ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, జూన్ 3: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు, మైనార్టీ ఐటీఐలు, ఆధునిక సాంకేతిక కేంద్రాల్లో 2025కు సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభించబడ్డాయని కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో ప్రవేశానికి 10వ తరగతి/8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆగస్టు నాటికి 14 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, 2 నుంచి 21వరకు దరఖాస్తులు (https://iti.telangana.gov.in) వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పంపాలని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు.

'ఇందిరమ్మ' బాధ్యులు సమన్వయంతో వ్యవహరించాలి

మాట్లాడుతున్న కోరం కనకయ్య

ఇల్లెందు, జూన్ 3: ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఆయన మంగళవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ,మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ తీసుకోవాలన్నారు. హౌజింగ్ శాఖ పీడీ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

సీసీ రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

గుండాల, జూన్ 3: మండలంలో సాయినిపల్లి పంచాయతీలోని ఘనపురం, పడిగోనిగుడెం పంచాయతీలోని కొడవటెంచ, గుండాల పంచాయతీలోని జగ్గాయిగూడెం, ముత్తాపురం పంచాయతీలోని తూరుబాక, మామకన్ను, కాచనపల్లి, జగ్గుతండాలో సుమారు 62లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు.

ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, జూన్ 3: మణుగూరులోని ఫెర్టిలైజర్స్ సీడ్స్ షాపులను మంగళవారం పోలీస్, వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ నాగబాబు, ఎస్సై మేడా ప్రసాద్, వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, ఏఈవో కొమరం లక్ష్మయ్య స్టాక్, రిజిస్టర్లను పరిశీలించారు. పీఏసీఎస్‌లోనే రసాయనిక ఎరువులు విక్రయాలు జరపాలని, రసాయనిక ఎరువులకు రైతులు కాకుండా వేరే వ్యక్తి వచ్చిన ఎడల ఇద్దరివి ఆధార్ సంఖ్య నమోదు చేసి ఎరువులను విక్రయించాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

బూర్గంపహాడ్ : నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో సదస్సును పరిశీలిస్తున్న ఆర్డీవో దామోదరరావు

టేకులపల్లి: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో మధు

బూర్గంపహాడ్, జూన్ 3: ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదరరావు అన్నారు. మంగళవారం మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. తొలిరోజు రెవెన్యూ ఆర్డీవో దామోదరరావు మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో జరిగే సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను తహసీల్దార్ శిరీషను అడిగి తెలుసుకున్నారు. తొలిరోజు రెవెన్యూ సదస్సుల్లో 123 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 68 సాదాబైనామా, 30 వారసత్వం కోసం మిగిలిన సాధారణ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో డీటీ రాంనరేష్, ఆర్ఐ నర్సింహారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి, జూన్ 3: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ఈ నెల 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ చెప్పారు. రైతులు తమ భూసంబంధ సమస్యలపై దరఖాస్తులు ఇవ్వవచ్చని అన్నారు. తొలి రోజైన మంగళవారం మండలంలోని కమలాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ గన్యా నాయక్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను ఈ సదస్సుల్లో పరిష్కరించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, జూన్ 3: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం ఆర్డీవో మధు చెప్పారు. మండ లంలోని ప్రెగళ్లపాడు, రాంపురం, కొత్త తండా, పెట్రాం చెలక, ఎర్రయిగూడెం పంచాయతీల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులను సందర్శించారు. ప్రేగళ్లపాడు సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఈ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. తహసీల్దార్ ఎల్.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, జూన్ 3: మండలంలోని గుంటిమడుగు గ్రామంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ రామకృష్ణ నిర్వహించారు. ఆర్ఐ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ, జూన్ 3: మండలంలోని గానుగపాడు, దామరచర్ల గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సును తహసీల్దార్ సంధ్యారాణి నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎల్.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి, జూన్ 3: పెనుబల్లి పంచాయతీలో మంగళవారం రెవెన్యూ సదస్సును తహసీల్దార్ పి.కృష్ణ నిర్వహించారు. మొత్తం 175 దరఖాస్తులను స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ వినయశీల, ఆర్ఐలు రాము, మంగ్యా, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్, జూన్ 3: మండలంలోని ఉల్వనూరు, దంతెలబోర, సంగం పంచాయతీల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఉల్వనూరు సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు విజయ్ చందర్, నళినీ కుమార్, పురుషోత్తం, సర్వేయర్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, జూన్ 3: మండలంలోని సమత్‌మోతే రెవెన్యూ గ్రామంలోని కొత్తగూడెం, గొల్లగూడెం గ్రామ సభలో రైతుల నుంచి 87 ధరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ కాంతయ్య తెలిపారు.

అశ్వాపురం, జూన్ 3: మండల వ్యాప్తంగా చింతిర్యాల, ఆమెర్ద, సంద్రలబోడు, చింతిర్యాల కాలనీ పంచాయతీల పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతులు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. 61 మంది రైతులు పలు సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తహసీల్దార్ రాజారావు తెలిపారు.

మణుగూరు టౌన్, జూన్ 3: మణుగూరులోని చిన్నరాయిగూడెం, అనంతారం గ్రామాల్లో అధికారులు 54 మంది రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.

పినపాక, జూన్ 3: మండలంలోని పోట్లపల్లి గ్రామంలో 160, గడ్డంపల్లిలో 45, అల్లంపల్లిలో 5 దరఖాస్తులను స్వీకరించినట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ గొంది గోపాలకృష్ణ తెలిపారు.

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

కరకగూడెం: రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

కరకగూడెం, జూన్ 3: రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దానం స్రవంతి అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం కరకగూడెం మండలంలోని రైతువేదిక భవనంలో ' నాణ్యమైన విత్తనం– రైతన్నకు నేస్తం' అనే వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఆమె రైతులతో మాట్లాడారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినప్పుడు దిగుబడులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఛటర్జీ, విస్తరణ అధికారులు ప్రశాంత్, అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

చర్ల, జూన్ 3: రైతులు నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడులు పెంచుకోవచ్చని మండల వ్యవసాయాధికారిణి ఎస్ లావణ్య అన్నారు. మంగళవారం చర్లలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నాణ్యమైన విత్తనాలు రైతన్నకు నేస్తం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన విత్తనాలు మండలంలో ఎంపిక చేయబడిన రైతులకు అందించి విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేశారు.

చంద్రుగొండ, జూన్ 3: సరిన పదునులో మాత్రమే విత్తనాలు నాటాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సైంటిస్ట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి సూచించారు. స్థానిక రైతు వేదికలో మంగళవారం 'నాణ్యమైన విత్తనం– రైతున్నకు నేస్తం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు తమ పంట భూముల్లో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు నాటితే సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలన్నారు. మేలు రకమైన విత్తనాలనే ఎంచుకోవాలన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకుడు పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌లెంట్ పూర్వ విద్యార్థికి సన్మానం

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

మణుగూరు టౌన్, జూన్ 3: మణుగూరులోని బాంబే కాలనీ ఎక్స్‌లెంట్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో చదివిన ఎల్.మనోజ్ జేఈఈ అడ్వాన్స్‌లో ఆలిండియా 768వ ర్యాంకు సాధించాడు. మంగళవారం ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మనోజ్‌కు వారి పాఠశాలల యాజమాన్యం తరపున సన్మానం చేశారు.

రాజీవ్ యువ వికాసం అమలుచేయాలి

దుమ్ముగూడెం, జూన్ 3: తక్షణమే రాజీవ్ యువ వివాసం పథకం అమలు చేయాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సిబిల్ స్కోర్ ఉంటేనే రుణాలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. యువతను మోసం చేసేలా ఈ పథకం ఉందని, యువతకు సబ్సిడీ రుణాలు ఎలాంటి లొసుగులు లేకుండా సిబిల్ స్కోర్‌తో సంబంధంలేకుండా అందించాలని కోరారు.

నేటి నుంచి మెగా లోక్ అదాలత్

టేకులపల్లి, జూన్ 3: కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు ఈ నెల 4 నుంచి 14వ తేదీ వరకు ఇల్లెందు కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని ఎస్సై రాజేందర్ తెలిపారు. ఆయన మంగళవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విత్తనాలు పంపిణీ

అశ్వారావుపేట, జూన్ 3: స్థానిక రైతు వేదికలో మంగళవారం రైతులకు విత్తనాలను స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్, మండల వ్యవసాయాధికారి శివరాం ప్రసాద్ పంపిణీ చేశారు. ఏఈవోలు సతీష్, షకీరాభాను, రవీంద్ర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, జూన్ 3: స్థానిక రైతు వేదికలో రైతులకు వరి, పెసర విత్తనాలను ఏవో అనూష మంగళవారం పంపిణీ చేశారు. నోడల్ ఆఫీసర్ నాగంజలి, ఏఈవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

21,22 తేదీల్లో టీయూసీఐ రాష్ట్ర మహాసభలు

పాల్వంచ, జూన్ 3: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ప్రథమ రాష్ట్ర మహాసభలు ఈ నెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి చెప్పారు. పాల్వంచలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు మధుసూదన్ రెడ్డి, గోనెల రమేష్, నూపా భాస్కర్, సతీష్, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఎర్రగుంట' సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ, జూన్ 3: పట్టణంలోని ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలను మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు సాయి, జెట్టి నరసింహారావు, సలవాడి ఎర్రయ్య, నిట్ట నర్సింహారావు, నక్క సత్యం, గుడివాడ నారాయణ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం

పాల్వంచ, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక కేఎస్‌పీ రోడ్‌లో ఉద్యమకారులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మానించారు. పాల్వంచ కళా పరిషత్ బాధ్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మంజూర్, మసూద్, మంతపురి రాజుగౌడ్, చెరుకు అశోక్, సమి, ఇజ్జగాని రవి గౌడ్, హసీబ్, బొల్లం భాస్కర్, మురళి కృష్ణ, గడ్డం సీతారాములు, సురేష్ నాయక్, జానీ, అప్పల నాయుడు, ఆదిల్, ఆకుల రాములు.. సన్మానం అందుకున్నారు.

హరీష్‌రావు జన్మదిన వేడుక

ఇల్లెందు, జూన్ 3: బీఆర్‌ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావు జన్మదిన వేడుకను పార్టీ నాయకులు మంగళవారం ఇల్లెందులో జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. నాయకులు దిండిగాల రాజేందర్, అజ్మీర బావు సింగ్, సిలివేరి సత్యనారాయణ, ఎస్.రంగనాథ్, డేరంగుల పోషం, లలితకుమార్ పాసి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి

పినపాక, జూన్ 3: మండలంలో ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. ఉపాధి హామి కూలీల వేతనాలు విడుదల కాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కూలీల వేతనాలు విడుదల చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బూర్గంపహాడ్, జూన్ 3: మండల పరిధిలోని సారపాక 33 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు, సారపాక–1, సారపాక–2 ఫీడర్ల మరమ్మతుల్లో భాగంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11.30 వరకు సారపాక క్రాస్ రోడ్ నుంచి ఐటీసీ బీపీఎల్ గేటు వరకు, మసీదు రోడ్, కండక్టర్స్ కాలనీ, ఏకశిల టైలర్ ఏరియా, తాళ్లగొమ్మూరు, గాంధీనగర్, రాజీవ్‌నగర్, భాస్కర్‌నగర్, శ్రీరాంపురం, బసప్ప క్యాంప్, పాత సారపాక, బొగ్గు సూర, సుందరయ్యనగర్, హోమియోపతి లైన్‌లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

డ్రంకెన్ డ్రైవర్లకు జరిమానా

కొత్తగూడెం టౌన్, జూన్ 3: మద్యం మత్తులో వాహనాలు నడిపిన (డ్రంకెన్ డ్రైవర్లు) 39 మందికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. వీరిలో తొమ్మిదిమందిని కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సైలు విజయ, తుంగ రాకేష్; 30 మందిని ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకుని కోర్టులో ప్రవేశపెట్టారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసినట్లు వారు ఒప్పుకోవడంతో న్యాయమూర్తి జరిమానా విధించారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, జూన్ 3: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు.

7,8 తేదీల్లో బ్యాడ్మింటన్ పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనేందుకు అండర్–11, 13, 15, 17, 19 బాలబాలికలు, మాస్టర్స్, మెన్ అండ్ ఉమెన్ (35+, 75+) జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 7,8 తేదీల్లో వేపలగడ్డ వివిన్ ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె.సావిత్రి ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఆమె వెల్లడించిన వివరాలు– శనివారం ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఈ జిల్లా వాసులు మాత్రమే పాల్గొనాలి. స్థానికత నిర్ధారణకు ఆధార్ కార్డును, స్కూల్/కాలేజీ స్టడీ సర్టిఫికెట్‌ను పరిగణిస్తారు. ఈ నెల 4వ తేదీలోపు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం సర్టిఫికెట్లను 9059722803 నంబర్‌కు వాట్సాప్‌లో పంపాలి. సింగిల్స్‌కు రూ.800, డబుల్స్‌కు రూ.1000, మిక్స్‌డ్ డబుల్స్‌కు రూ.1000 చొప్పున ఎంట్రీ ఫీజు ఉంటుంది. మరిన్ని వివరాలకు 9866793238, 9059722803, 9885401029 నంబర్లలో సంప్రదించవచ్చు.

యువతి అదృశ్యం

పాల్వంచ రూరల్, జూన్ 3: యువతి అదృశ్యంపై కేసు నమోదైంది. పోలీసులకు అందిన ఫిర్యాదులోని వివరాలు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి, ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఆమె మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన ల్యాప్ ట్యాప్ తీసుకుని బయటకు వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. ఆమె కుటుంబీకులు అన్నిచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ తెలియలేదు. ఆమె తండ్రి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కుంగ్‌ఫూ, కరాటేలో జిల్లాకు పతకాలు

పతకాలు సాధించిన క్రీడాకారులు

కొత్తగూడెం టౌన్, జూన్ 3: ఖమ్మంలో ఆదివారం కుంగ్‌ఫూ, కరాటే జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. అండర్–17 బాలుర విభాగంలో లికిత్ చరణ్– బంగారు పతకం, అండర్–14 బాలికల కటాస్ విభాగంలో సాయిశృతి– కాంస్య పతకం, అండర్–12 బాలికల కటాస్ విభాగంలో సంతోషి– కాంస్య పతకం, అండర్–10 బాలికల కటాస్ విభాగంలో షణ్ముఖ– వెండి పతకం సాధించారు. వీరిని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్స్ నాగ సీతారాములు, సాబీర్‌పాషా, మహిధర్, కరాటే–కుంగ్‌ఫూ మాస్టర్ కాశీ హుస్సేన్ తదితరులు అభినందించారు.

మణుగూరు సీఐని కలిసిన నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు


సీఐని సన్మానిస్తున్న నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు

మణుగూరు టౌన్, జూన్ 3: మణుగూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగబాబుని నేతాజీ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరులో మంచి కార్యక్రమాలు చేస్తుందని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సామ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కోశాధికారి వడ్డాణం రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశబోయిన తిరుపతిరావు పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్ నాయకులకు ప్రశంసాపత్రం

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

మణుగూరు టౌన్, జూన్ 3: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీటీపీఎస్ మణుగూరులో జరిగిన కార్యక్రమంలో జీటీ ట్రాన్స్‌ఫార్మర్ మద్రాస్ నుంచి మన బీటీపీఎస్‌కు వచ్చే క్రమంలో ట్రాన్స్‌పోర్టు చేస్తున్న భారీ వాహనం మిట్టగూడెం సమీపంలోకి రాగానే మరమ్మతులకు గురైంది. దీంతో మరొక భారీ వాహనం రావడానికి పది రోజుల సమయం పడుతుందని ఆ ట్రాన్స్‌పోర్టు చేసే కాంట్రాక్టర్ చెప్పాడు. బీటీపీఎస్ ప్లాంట్ వరకు చేర్చడానికి రెండు పేలోడర్ (టేరక్స్)ల సహాయంతో సవాల్‌గా తీసుకొని ప్లాంట్ లోకి తీసుకొచ్చారు. అనుకున్న సమయానికి ఇన్‌స్టాల్ చేయడానికి తోడ్పడిన టీఆర్‌వీకేఎస్ రీజినల్ సెక్రటరీ కలకుంట్ల సంతోష్‌రెడ్డి, కడపకొండ మధును సీఈ బిచ్చన్న ప్రశంసాపత్రాన్ని అందించారు. వీరిని టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, జెన్కో సహాయ కార్యదర్శి బీటీపీఎస్ రీజినల్ అధ్యక్షుడు షేక్ సాధిక్‌పాషాలు అభినందించారు.

ప్రైవేటు కళాశాలలు దోపిడీని అరికట్టాలి


మాట్లాడుతున్న రవీందర్

భద్రాచలం, జూన్ 3: ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అలాంటి కళాశాలలపై చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆ సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ప్రైవేటు కళాశాలలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షణీయమైన నకిలీ బ్రోచర్లతో బురిడి కొట్టిస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంపత్, రామచందర్‌రావు, కిరణ్, అశోక్ పాల్గొన్నారు.

చింతకుంటకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

అశ్వాపురం, జూన్ 3: చింతకుంట గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీవో ముత్యాలరావుకు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎంపీవో సమస్యపై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. పగడాల కరుణాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మేడేపల్లి రాజేష్, మర్రి మధుసూదన్‌రెడ్డి, సుందర్‌రావు, నాగమ్మ, మంగమ్మ, వసంత వెంకటేశ్వర్లు, రాంబాబు, భద్రయ్య, స్వప్న, వెంకన్న, లింగమ్మ, ఉమ, విజయలక్ష్మి, సూరమ్మ, యశోద, రేణుక, నాగమణి పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

దుమ్ముగూడెం, జూన్ 3: అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను దుమ్ముగూడెం పోలీసులు సోమవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపురం, రేగుబల్లి గ్రామాల్లోని గోదావరి రేవు నుంచి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఘటనా ప్రదేశానికి వెళ్లి ట్రాక్టర్లను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఇసుకతో పట్టుబడిన ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుడుంబా స్థావరంపై దాడి

కరకగూడెం, జూన్ 3: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం 9 మంది గుడుంబా విక్రేతలను ఎక్సైజ్ సీఐ రాజీరెడ్డి తహసీల్దార్ కాంతయ్య ఎదుట బైండోవర్ చేశారు. అంతకుమందు సీఐ రాజీరెడ్డి ఎక్సైజ్ అధికారులతో కలిసి మండలంలోని చొప్పాల పంచాయతీ విప్పలగుంపు గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో 200వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడతు.. గుడుంబా విక్రయిస్తూ పట్టుబడితే ఆరునెలలు జైలు, రూ.1లక్ష జరిమానా ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ అశ్రఫ్‌అలీ, సిబ్బంది ఆంజనేయులు, కృష్ణవేణి, ధనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అల్లాడి బ్రహ్మం**, తండ్రి: **తిరుపతయ్య, వృత్తి : వ్యాపారం, వయస్సు : 64** సం||లు, **నివాసం :** ఇ.నెం. 13-23, పేటమాలపల్లి, అశ్వారావుపేట, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు ఛార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి :__ జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో చేరిన పేటమాలపల్లి యందు గల ఇ.నెం. 14-38 (P.T.I.N.No. 1308101916) దాఖల, ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహ గల దాని మొత్తం వైశాల్యం. 383.33 చదరపు గడములు ఇందులో నిర్మాణమైన ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి వైశాల్యం. 200.00 చదరపు అడుగులు. **డాక్యుమెంట్ నెం : 1564/2025** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : అల్లాడి వెంకట ముత్యం, **పడమర** : మున్సిపల్ రోడ్, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్, **దక్షిణం** : పిల్లెం వరలక్ష్మి గారి ఇల్లు.

ఇట్లు : గంద్ర దీనదయాళ్
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దూదిగం బేబీ నరసమ్మ W/o: సత్యనారాయణ, వయస్సు: 51**సం||లు, వృత్తి : వ్యాపారం, **నివాసం:** ఇ.నెం.8-62, కోనేరు బజార్, అశ్వారావుపేట గ్రామం, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు ఛార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి:__ జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్-రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, పూర్వము అశ్వారావుపేట గ్రామపంచాయితీ రికార్డులో మరియు ప్రస్తుతం అశ్వారావుపేట మున్సిపల్ రికార్డులో వ్యవహరించబడుచూ, అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో చేరిన కోనేరు బజార్ యందు గల ఇంటి నెంబరు :9-128/1A (PTIN No.1308103254) దాఖల ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు ఇందుకు అనుబంధమైన ఖాళీ స్థలముతో సహా గల దాని మొత్తం వైశాల్యం : 198.33 చ||గ||/165.82 చ||మీ|| మరియు **డాక్యుమెంట్ : 2384/2025**, ఇందులో నిర్మాణమైన ACC రేకుల కప్పుతో కూడిన ఇల్లు కట్టుబడి వైశాల్యం : 200.00 చ||అ|| గల స్థిరాస్తికిను హద్దులు : **తూర్పు:** ఏరిబోయిన వెంకన్న బాబు గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరము:** అడప సూర్యనారాయణ గారి ఇల్లు, **దక్షిణము:** చేబ్రోలు కిషోర్ గారి ఇల్లు.

ఇట్లు : గంద్ర దీనదయాళ్, అడ్వకేట్ & నోటరీ,
సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తరిగొప్పుల శంకరరావు,** తండ్రి: **జగదీశ్వరరావు, వృత్తి : వ్యాపారం, వయస్సు : 32** సం||లు, **నివాసం :** ఇ.నెం. 8-67/1A, కోనేరు బజార్, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు ఛార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి__ : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, అశ్వారావుపేట మండలం, పూర్వము అశ్వారావుపేట గ్రామ పంచాయితీ రికార్డులో మరియు ప్రస్తుతము అశ్వారావుపేట మున్సిపల్ రికార్డులో వ్యవహరించబడుచూ, అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో చేరిన కోనేరు బజార్ యందు గల ఇంటి నెం. 8-67/1A (PTIN No: 1308102121) దాఖల RCC బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ స్థలంతో సహ గల దాని మొత్తం వైశాల్యం. 122.22 చదరపు / గజములు / 102.19 చదరపు మీటర్లు మరియు ఇందులో నిర్మాణమైన R.C.C. బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం. 200.00 చదరపు అడుగులు. **డాక్యుమెంట్ నెం : 2411/2025** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : తరిగొప్పుల ఆంజనేయులు గారి ఇల్లు, **పడమర** : తరిగొప్పుల నాగేశ్వరరావు గారి ఇల్లు, **ఉత్తరం** : తోట రాంబాబు గారి ఇల్లు, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు.

ఇట్లు : గంద్ర దీనదయాళ్
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VECHILE FOR SALE
1). AP20TB8989, TATA LPT 3118 TC52 BSIII, 12 TYRE TIPPER, YEAR 2012
Cell:9959445835
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616